





## జనగణన విధులు సమర్థవంతంగా
# నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

5 లో..

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 24 :
జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్ధ వంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికరులు ఉపగణాంక అధికారులతో అదనపు జనగణన అధికారి లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే ప్రణాళికలలో భాగంగా సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడు తుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు.



# క్షయ రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి

- మెదక్ శాసనసభ్యులు రోహిత్ రావు
- జిల్లా లో క్షయ (టీబీ ) వ్యాధి నిర్మూలనకు విస్తృత చర్యలు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

4 లో..

మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 24 :
క్షయవ్యాధి (ఒదీ) నివారణ పైన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ వి .2.0 అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెదక్ శాసనసభ్యులు మైనాంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ శాసన శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ....క్షయవ్యాధి (టీబీ ) నియంత్రణలో ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన పెంపు పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు .మొదటగా అధిక జనాభా గల ప్రాంతం లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి నాట్ , మైక్రోస్కోపీ, ఎక్స్-రే ద్వారా నిర్ధారణకు పంపాలని అధికారులకు

మిగతా 5లో...




# సీజ్ చేసిన ఇసుకకు బహిరంగ వేలం

### ఇసుక నిల్వలపై కఠిన చర్యలు కొనసాగింపు

వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 24:
వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం అక్రమంగా నిల్వ చేసిన ఇసుకపై అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఆ ఇసుకను బహిరంగంగా వేలం వేయడం జరిగింది.ఈ వేలానికి మొత్తం 16 మంది పాల్గొనగా, వారిలో ఒకరు అత్యధికంగా రూ.52 వేల బిడ్‌తో ఇసుకను సొంతం చేసుకున్నారు.వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ పేరుతో డీడీ రూపంలో ప్రభుత్వ ఖాతాకు జమ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలోనైనా ...

# తహసిల్దార్లకు చిత్తశుద్ధి అవసరం

**-భూ భారతి దరఖాస్తులు పరిష్కరించడంలో -రెవెన్యూ శాఖ పారదర్శక పాలన కోసం పనిచేయాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి24 : జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కరించడానికి తహసిల్దారులకు చిత్తశుద్ధి అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుండి భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ జాబితా తయారీ, ఇతర రెవెన్యూ సమస్యలపై గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంలో తహసిల్దారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. రెవెన్యూ శాఖలో పారదర్శకత పాలన కోసం అధికారులందరూ పాటుపడాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలకు వెనకాడబోమని తహసీదార్లను ముక్తకంఠంతో హెచ్చరించారు. మండలాల వారీగా భూభారతి, ప్రజావాణి ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయో వాటన్నింటినీ శాశ్వతంగా పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఓటర్ జాబితా తయారీ అన్ని శాఖల సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని సొంత నిర్ణయాలకు తావు లేదన్నారు. గూగుల్ మీట్లో ఆర్డీవోలు, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన

**విద్యార్థులకు కీలక సూచనలు**




వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 24: నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ లిటరసీ కౌన్సిలర్లు వడ్ల నాగేందర్, జి. శ్రీనివాస్ కలిసి వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై సమగ్రంగా వివరించారు. బ్యాంక్ ఖాతాల రకాలు, కేవైసీ, నామినీ వివరాలు, డిజిటల్ పేమెంట్స్ వినియోగం, సైబర్ మోసాల నుంచి రక్షణ ఇలాంటి కీలక అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్యతో పాటు ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, వెంకటస్వామి, శ్రీనివాసరావుతదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



# సీజ్ చేసిన ఇసుకకు బహిరంగ వేలం

**ఇసుక నిల్వలపై కఠిన చర్యలు కొనసాగింపు**



వెల్దుర్తి ప్రజాజ్యోతి మార్చ్ 24: వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం అక్రమంగా నిల్వ చేసిన ఇసుకపై అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఆ ఇసుకను బహిరంగంగా వేలం వేయడం జరిగింది. ఈ వేలానికి మొత్తం 16 మంది పాల్గొనగా, వారిలో ఒకరు అత్యధికంగా రూ.52 వేల బిడ్‌తో ఇసుకను సొంతం చేసుకున్నారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ పేరుతో డీడీ రూపంలో ప్రభుత్వ ఖాతాకు జమ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలోనైనా అక్రమంగా ఇసుక నిల్వ లేదా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అక్రమ ఇసుకపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని, ఇటువంటి చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.



# అకాల వర్షంతో అన్నదాతల్లో నిరాశ వర్షనాలతో గుబులు



కల్హే ర్. 24. మార్చి. ప్రజా జ్యోతిః సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై పలు గ్రామాల్లో చిరుజల్లులు కురిశాయి. అకాలంగా కురుస్తున్న ఈ వర్షం వల్ల సాగు చేసిన పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పండిన పంట చేతికొచ్చే సమయంలో వరుణుడు కన్నెర్ర చేయడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు అన్నదాతలకు టార్పిన్ కవర్లు అందజేయడం వంటి చర్యలు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని తడిసిన ధాన్యాన్ని వెంటనే తీసుకున్నచో మొలకెత్తి అవకాశాలు తక్కువ ఉంటాయని రైతులు ఆవేదన వ్యక్తం.

# కాంక్రీట్ సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన

**సర్పంచ్ బండారి సంతోషి సాయిలు**

కల్హే ర్. 24.మార్చి. ప్రజా. జ్యోతిః సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామంలోని 7, 8 వార్డుల్లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బిబిపేట సర్పంచ్ బండారి సంతోష్ సాయిలు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని అంతర్గత రహదారుల అభివృద్ధిలో భాగంగా ఈ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గ్రామస్థుల సౌకర్యార్థం ప్రభుత్వం కేటాయించిన నిధులతో ఈ రహదారిని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. బిబిపేట గ్రామానికి కావలసిన అన్ని సౌకర్యాలను తీర్చడానికి కృషి చేస్తామని అలాగే సస్యశ్యామలం కొరకు చెట్లను నాటడం మురికి కాలువల పరిశుభ్రత పై అవగాహన కలిగిస్తామని తెలిపారు.



# డ్యామ్ బ్యాక్‌వాటర్స్‌లో గుర్తు తెలియని మృతదేహం కలకలం



వెల్దుర్తి - మాసాయిపేట్ ప్రజాజ్యోతి మార్చ్ 24:మెదక్ జిల్లా మాసాయిపేట్ మండలం హకీంపేట్ గ్రామ పరిధిలోని గోపాలకృష్ణపురం సమీపంలోని హల్దీ వాగు డ్యామ్ బ్యాక్‌వాటర్స్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించి పరిశీలించారు. ఈ ఘటనపై వెల్దుర్తి ఎస్ఐ రాజు వివరాలు తెలియజేస్తూ, మృతుడి వివరాలు ఇంకా గుర్తించలేకపోయామని తెలిపారు. మృతదేహం గుర్తింపునకు సంబంధించి స్థానిక ప్రజలు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే వెంటనే 8712657931,8712657890 పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## జాతీయ న్యాయ సేవాధికార సంస్థ




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర ఈరోజు న్యాయవాదులతో ఈ నేల 28 వ తేదిన నిర్వహిస్తున్న జాతీయ లోకదలత్ సందర్భంగా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు న్యాయమూర్తి మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు,ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరు వర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. మరియు న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్తశీ లో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తేలిపారు.

ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి .జి.భవాని చంద్ర , ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జీ కార్యదర్శి ఐ.ఎ.= తేజో కార్తీక్, బార్ జనరల్ సెక్రటరీ వి మహేశ్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సమతా స్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహణ

**కొండాపూర్ ప్రజా జ్యోతి:**

విద్యార్థులలో సాధారణ జ్ఞానం, ఆలోచనా శక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సమతా స్కూల్లో క్విజ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. క్విజ్‌లో సాధారణ జ్ఞానం, సైన్స్, ప్రస్తుత వ్యవహారాలు మరియు ర్యాపిడ్ ఫైర్ వంటి పలు రౌండ్లు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మరియు యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. విజేతలను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు.




# భారతదేశ ప్రపంచ దేశాలకు ఆదర్శ మూర్తి శ్రీమతి ఇందిరా గాంధీ

**రాజకీయాలలో ఐరన్ లేడీ మాత్రమే కాదుభారతదేశ. ప్రపంచ దేశాలకు ఆదర్శ మూర్తి శ్రీమతి ఇందిరా గాంధీ**

**రాజకీయాలలో ఐరన్ లేడీ మాత్రమే కాదు.. నిలువెత్తు కృతజ్ఞతా చిహ్నం కూడా**



**కల్వ ర్. 23 మార్చి. ప్రజా జ్యోతిః**

భారతదేశ నికే కాదు ప్రపంచ దేశాలకు మహిళల యొక్క బాధ్యత భరోసా నేను నా దేశం నా వారు అని రీతిలో పరిపాలించిన మహిళా దిగ్గజం మహిళా మణిరాలు. భారతదేశంలో ప్రపంచ దేశాలు గర్వించ తగిన మహిళ ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న శ్రీ మతి ఇందిరాగాంధీ తన హయాంలో తీసుకుని అమలు చేసిన నిర్ణయాలు ఓ సంచలనం. అంతర్జాతీయ రాజకీయాలలో ఆమెది అందె వేసిన చెయ్యి. యుద్ధ సమయాలలో ఆమె వేసిన అడుగులు విప్లవాత్మకం. ఇక పేదల పాలిట ఆమె పెన్నిది. జనం ఆప్యాయంగా ఆమెను ఇందిరమ్మా అని పిలుచుకున్నారు. గరీబీహఠావో అంటూ దేశంలో పేదరిక నిర్మూలనకు నడుంబిగించారు. ఇందిరాగాంధీ.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. యావత్ ప్రపంచంలో ఈ పేరు తెలియని వారెవ్వరూ ఉండరు. దేశ చరిత్రలో ప్రధానిగా ఎన్నికైన ఏకైక మహిళ ఇందిరాగాంధీ. దాదాపు 16 ఏళ్ల సుదీర్ఘకాలం భారతదేశ ప్రధానిగా కొనసాగిన ఏకైక వనిత ఇందిరాగాంధీ. ఉక్కుమహిళగా పేరు తెచ్చుకున్న ఇందిరాగాంధీ తన హయాంలో తీసుకుని అమలు చేసిన నిర్ణయాలు ఓ సంచలనం. అంతర్జాతీయ రాజకీయాలలో ఆమెది అందె వేసిన చెయ్యి. యుద్ధ సమయాలలో ఆమె వేసిన అడుగుఇక పేదల పాలిట ఆమె పెన్నిది. జనం ఆప్యాయంగా ఆమెను ఇందిరమ్మా అని పిలుచుకున్నారు. గరీబీహఠావో అంటూ దేశంలో పేదరిక నిర్మూలనకు నడుంబిగించారు. బ్యాంకింగ్ రంగాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా వాటిని జాతీయం చేశారు.బంగ్లాదేశ్ విముక్తి కోసం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి విజయం సాధించారు. ఆ సందర్భంగా ఆమెను ప్రత్యర్థులు సైతం ప్రశంసలతో ముంచెత్తారు. వాజ్ పేయి అయితే ఇందిరాగాంధీని కాళికాదేవితో పోల్చి పొగడ్తల్లో ముంచెత్తారు. అలాగే రాజభరణాలను రద్దు చేస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు.పోఖ్రాన్ అణు పరీక్షలను విజయవంతంగా నిర్వహించి భారత్ అణుశక్తి దేశంగా అవతరించడానికి దోహదపడ్డారు. అలాగే ఖలిస్తాన్ వేర్పాటు వాదాన్ని సమూలంగా అణచివేయడానికి ఆపరేషన్ బ్లూస్టార్ నిర్వహించారు. అయితే ఎంతటి మనిషికైనా జీవితంలో ఒడిదుడుకులు తప్పవు. దేశంలో ఎమెర్జెన్సీ తరువాత 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది.ఆ తరువాత ఆమె రాజకీయంగానే కాకుండా, ఆర్థికంగా కూడా ఇబ్బందుల్లో పడ్డారు. ప్రత్యర్థుల ఫిర్యాదులతో కేంద్ర ప్రభుత్వం అప్పట్లో ఆమె బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడంతో కనీసం కోర్టు ఖర్చులకు కూడా చేతిలో డబ్బులోని పరిస్థితిని ఇందిరాగాంధీ ఎదుర్కొన్నారు. దేశంలోనే తిరుగులేని నాయకురాలిగా ఇండియాయే ఇందిర, ఇందిరే ఇండియా అని మన్ననలు అందుకున్న ఇందిరాగాంధీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో పడి ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థిని ఎదుర్కొన్నారు. ఆ సమయంలో ఏదో పని మీద ఇందిరాగాంధీ గారిని కలవడానికి వచ్చిన పి.వి.నరసింహారావురావును.‘మిస్టర్ పీవీ నాకు కొంచెం డబ్బు అవసరం, సర్దగలరా? అని అడిగారు. దానికి పీవీ ఎంత మేడం అని అడిగితే.. ఇందిరాగాంధీ ఒక వేలు చూపించారట.దానికి పీవీ లక్షా అంత నా వద్ద లేదు ఓ ముప్పై వేలు ఉన్నాయి అన్నారట. అందుకు ఇందిరాగాంధీ పేలవంగా ఓ నవ్వు నవ్వి వేలూ లక్షలూ కాదు పీవీ కోటి రూపాయలు కావాలి అనడంతో..



పీవీ ప్రయత్నిస్తాను అని చెప్పి బయటకు వచ్చారట. ఆ తరువాత అప్పటి హిందూపురం ఎంపీ సోమశేఖర్ కు విషయం చెప్పి సర్దగలవా అని అడిగితే.ఆయన తన వల్ల కాదు అని ఎల్జీ బాలకృష్ణ పేరు సూచించారట. ఎల్జీ బాలకృష్ణ కోయంబత్తూరు కేందరంగా వ్యాపారాలు సాగించేవారు. ఆయనకు హిందూపురంలోనూ రెండు స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. సోమ శేఖర్ బాలకృష్ణను కలిసి విషయం చెప్పగానే.క్షణం ఆలోచించకుండా అంత గొప్ప నాయకురాలు అడిగితే కాదనడం ఏమిటి అంటూ వెంటనే రెండు ట్రంకు పెట్టేల్లో కోటి రూపాయలు నింపి ఇచ్చి పంపించారట. అప్పట్లో వందరూపాయల నోటే పెద్దది. అటువంటి వందరూపాయల నోట్లను కట్టలు కట్టి రెండు ట్రంక్ పెట్టెల్లో నింపి ఇద్దరు మనుషులను తోడిచ్చి మరీ ట్రైన్ ఎక్కించారట. ఆ సొమ్ము అలా పీవీ నరసింహరావు ద్వారా ఇందిరాగాంధీకి చేరింది.ఎవరిచ్చారు అని అడిగితే పీవీ ఎల్జీబాలకృష్ణ పేరు చెప్పారు. ఇందిరాగాంధీ ఆ పేరు నోట్ చేసుకున్నారట. సాధారణంగా అయితే ఈ ఎపిసోడ్ ఇక్కడితో ఆగిపోతుంది. ఎందుకంటే ఇందిరాగాంధీ అంతటి గొప్ప వ్యక్తి అడిగితే ఇవ్వడం, ఆ తరువాత ఆ విషయం మరుగున పడిపోవడం జరుగుతుందిప.కానీ ఇందిరాగాంధీ వ్యక్తిత్వం అలాంటిది కాదు. 1980 ఎన్నికలలో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ అద్భుత విజయం సాధించింది. ఆమె ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ ప్రమాణ స్వీకారానికి తనను కష్టకాలంలో ఆదుకున్న బాలకృష్ణను ప్రత్యేకంగా ఆహ్వానించారు.తన కారులో ప్రమాణ స్వీకార వేదిక వద్దకు తీసుకువెళ్లారు. ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎల్జీ బాలకృష్ణకుప్రత్యేక ఆసనం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమం ముగిసిన తరువాత తన ఇంటికి తీసుకువెళ్లి ఆయనతో కలిసి భోజనం చేశారు. ఇవేవి మొక్కుబడికి చేసిన మర్యాదలు కావు.దేశ ప్రధాని హోదాలో ఉన్న వ్యక్తి, మనస్ఫూర్తిగా చేసిన మర్యాదలు. మూడేళ్ల కిందట ఎల్జీ బాలకృష్ణ తనకు కష్ట కాలంలో చేసిన సాయాన్ని మరిచిపోకుండా ఆయనకు ఆత్మీయ సత్కారం చేశారు ఇందిరాగాంధీ. ప్రధాని హోదాలో ఉన్న ఇందిరా గాంధీ ఆయనకు హాయ్ చెప్పి, షేక్ హ్యాండిచ్చి ఊరుకోవచ్చు. కాదనేవారు ఎవరులేదా, వేరొకరికి అప్పచెప్పి, ప్రమాణ స్వీకారంలో ముందు వరుసలో సీటు కేటాయించి, ఓ ఫోటో దిగి వెళ్లిపోవచ్చు. అదే గొప్ప. కాని.. ఇందిరాగాంధీ అలా చేయలేదు.గతం గుర్తుంచుకొని స్వయంగా ఆహ్వానించి, తమతోనే తీసు కెళ్ళి ఇంట్లో కలిసి భోం చేయడం, ఆమె ఔన్నత్యానికి ప్రతీక. చేసిన మేలును మరువని హృదయపూర్వక కృతజ్ఞత. అది ఒక గొప్ప జ్ఞాపిక. ఉదయం సాయం చేసిన వారిని సాయంకాలానికే మర్చిపోతున్న ఈ రోజుల్లో పొందిన ఉపకారాన్ని గుర్తుంచుకొని సరైన గుర్తింపు ఇచ్చే వారే నిజమైన నాయకులని నిరూపించిన వాస్తవ ఘటన. ఇందిర వ్యక్తిత్వాన్ని, ఔన్నత్యాన్నీ నేటి తరం నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుగువన్ ఆకాంక్షిస్తోంది.లు విప్లవాత్మకం. కాంగ్రెస్ వాదులు గాంధీ వాదులు భారతదేశానికి చెందిన ప్రతి ఒక్క నేను నాదేశం నీ గర్వించదగేటట్టు చేసిన ఆ ఒక్క మహిళకు సర్వదా రుణపడి ఉన్నామని ఆమె చేసిన సేవలను కొనియాడతో ఎల్లవేళలా మరువని క్షణాలు ఉండకూడదు దేశానికి కాదు ప్రపంచానికి ఒక గొప్ప మహిళలు ప్రసాదించిన మన భారతదేశం ఎంత గొప్పదో మనం గర్వించదగిన వాళ్ళము మనం గొప్పవాళ్ళం జై హింద్ జై జవాన్ జై కిసాన్





# క్షయ రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి

**-మెదక్ శాసనసభ్యులు రోహిత్ రావు-జిల్లా లో క్షయ (టీబీ ) వ్యాధి నిర్మూలనకు విస్తృత చర్యలు**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 24 :**

క్షయవ్యాధి (ఠదీ) నివారణ పైన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ వి .2.0 అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెదక్ శాసనసభ్యులు మైనాంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మెదక్ శాసన శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ....క్షయవ్యాధి (టీబీ ) నియంత్రణలో ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన పెంపు పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు .మొదటగా అధిక జనాభా గల ప్రాంతం లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి నాట్ , మైక్రోస్కోపీ, ఎక్స్-రే ద్వారా నిర్ధారణకు పంపాలని అధికారులకు సూచించారు.డయాబెటిస్, పోషకాహార లోపం, వృద్ధులు ఇతర సహవ్యాధులు ఉన్నవారిని ప్రాధాన్యంగా స్క్రీనింగ్ చేయాలని,అన్ని కేసులను నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,అన్ని శాఖల మధ్య సమన్వయం పెంచి ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని...గుర్తించిన టీబీ రోగులకు తక్షణ చికిత్స అందించాలన్నారు . టీబీ నివారణకు ముందస్తు గుర్తింపు, వ్యక్తిగత పరిశుభ్రత, బీసీజీ టీకా టీబీ లక్షణాలపై (దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు) ప్రజల్లో అవగాహన పెంపు చేయాలని సూచించారు.జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ ..జిల్లాలో అధిక ప్రమాదం ఉన్న 99 గ్రామాలు గుర్తించడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా 389 కేసులు గుర్తించామని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు నిశ్చయ పోషణ అభియాన్ పథకం కింద నెలకు వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఆ గ్రామాల్లో సమగ్ర స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, ఈ కార్యక్రమంలో ప్రజలంద రికీ ఎక్స్-రే, స్పుటమ్ పరీక్షలు, హీమోగ్లోబిన్ (హెచ్ బీ ) పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. డి సి హెచ్ శివ దయాల్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాల ను అమలు చేస్తున్నామన్నా రు. టీ క్షయ వ్యాధి గుర్తించిన గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది మొదటి ప్రాధాన్యతగా ఇంటింటిని సందర్శించి ఇంట్లో ఉన్న 14 సంవత్సరాల పైబడిన వ్యక్తులకు పలు పరీక్షలు చేసి వ్యాధి లక్షణాలు కలిగిన వ్యక్తులకు తక్షణమే చికిత్స అందించడం జరుగుతుంద న్నారు.అంతకుముందు క్షయ వ్యాధి నివారణకై కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం క్షయ వ్యాధి నివారణ కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ హరిత నర్సింగరా వు, సూపరింటెంట్ సరిత దేవి, శైలజ, హరి ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, ప్రోగ్రాం అధికారులు, ఐ ఎం ఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# యువకులు క్రీడలపట్ల ఆసక్తిని కనబరచాలి

**- కాంగ్రెస్ నాయకులు సర్వాణి లక్ష్మణ్**



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మార్చి 24 :**

మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో ఉగాది ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత జాతర సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నాయకులు సర్వాణి లక్ష్మణ్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. యువకులు క్రీడల్లో రాణించాలని ప్రతిభావంతులైన క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం నిర్వహించిన గ్రామ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ లో ఫైనల్ లో చరణ్ యాదవ్ వర్సెస్ ఆకుల హర్షవర్ధన్ ఇరు జట్ల మధ్య హోరాహోరి గా జరిగిన పోరులో చరణ్ యాదవ్ జట్టు విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన జట్టుకు సర్వాణి లక్ష్మణ్ ట్రోఫీ మరియు నగదు బహుమతి 5000/- రూపాయలు అందజేయడం జరిగింది. రన్నర్, అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు మరియు ఆకుల హర్షవర్ధన్ జట్టుకు గాజరబోయిన శ్రీనివాస్,గాజరబోయిన నారాయణ యాదవ్ లు ట్రోఫీని మరియు నగదు 3000/- రూపాయలు అందజేయడం జరిగింది. టోర్నమెంట్ కు సహకరించిన గ్రామ పెద్దలందరికీ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేట నియోజక వర్గం కోసం పోరాటం చేద్దాం

**వెనుకబడిన రామాయంపేట ను అభివృద్ధి చేద్దాం**

**పోయిన కార్యాలయాలు మళ్లీ తీసుకురావాలి**

**ఆర్థిక వాణిజ్యపరంగా అభివృద్ధి కావాలి**

**రామాయంపేట నియోజకవర్గానికి అందరూ పార్టీలకు అతీతంగా ముందుకు రావాలి**

**, చిలుక స్వామి ముదిరాజ్ కాంగ్రెస్ నాయకుడు**



**రామాయంపేట ప్రజా జ్యోతి మార్చి 24:** గతంలో రామాయంపేట వాణిజ్య రాజకీయ వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధిగా చెందింది కానీ రాజకీయ నాయకుల స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల అధికారం కోసం కొందరు రామాయంపేట నియోజకవర్గము మెదక్ నియోజకవర్గం గా చేయడానికి కావడానికి కారణమయ్యారు అప్పుడే పోరాటం చేస్తే ఇప్పుడు రామాయంపేట ఎంతో అభివృద్ధిలో కొనసాగేదని కాంగ్రెస్ నాయకుడు చిలుక స్వామి ముద్రాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు చుట్టుముట్టు ఉన్న నాలుగు మండలాలకు 102 గ్రామాలకు రామాయంపేట తాలూకాగా బ్లాక్ సమితిగా ఉండేది అన్నారు ఇక్కడ డివిజన్ స్థాయిలో ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పశు వుల ఆసుపత్రి సేల్స్ టేక్స్ డివిజనల్ తాలూకా కార్యాలయంలో కొనసాగే వి నియోజకవర్గాన్ని మార్చడానికి గత రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్లనే ఇక్కడి నుండి కార్యాలయాలని మెదక్ ఇతర ప్రాంతాలకు తరలిపోయాయని అన్నారు నేడు మండలం కాకుండా మున్సిపాలిటీ స్థాయిలో మూడు గ్రామాల పట్టణంగా మున్సిపాలిటీగా రామాయంపేట ఉండడంతో వాణిజ్యపరంగా వ్యాపారంగా అనేక మంది వ్యాపారులు అలాగే స్థానిక కూలి మరియు కార్మికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు కార్యాలయాలు లేకపోవడంతో ఇతర మండలాల ప్రజలు కూడా రాకపోవడం రామాయంపేట బోసిపోతుందన్నారు కాబట్టి ప్రస్తుతం లోక్సభలో కొత్త నియోజకవర్గాల డీలిమిటేషన్ కార్యక్రమం జరుగుతుంది కాబట్టి రామాయంపేట నుండి ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు నియోజకవర్గ గురించి పార్టీలకతీతంగా నాయకులు ప్రజలు యువజన సంఘాలు కుల సంఘాలు వినతి పత్రాలు సమర్పించడమే కాకుండా ఏకకంఠంతో నియోజకవర్గ కోసం పోరాటానికి సిద్ధం కావాలని ఆయన కోరారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**-హర్షం వ్యక్తం చేసిన సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియాలిశ్రీ**

**రేగోడ్ ప్రజా జ్యోతి (మార్చి 24):**

మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం రేగోడ్ మండల వైద్య అధికారి డాక్టర్ వికాస్, వైద్య అధికారిణి శ్వేత ఆధ్వర్యంలో రేగోడ్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో నేడు విశేష స్పందన లభించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 250 మంది వివిధ అనారోగ్య సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకొని వైద్యము అందించి అవసరమైన మందులను అందించారని తెలిపారు.ఈ క్యాంపు నందు స్పెషలిస్ట్ డాక్టర్లు సాధారణ వైద్య నిపుణులు విగ్నేష్, స్త్రీ వైద్య నిపుణులు మౌనిక, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు ప్రసాద్, పిల్లల వైద్య నిపుణులు తిరుమలేష్, అఫ్తామలజి హర్షిత, డెంటల్ మాదవిలత రోగులను పరీక్షించి వైద్యము అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేగోడ్ సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూడు చక్రాల వాహనం స్కిడ్

**రోడ్డు ప్రమాదంలో వికలాంగ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు**



**కల్హే ర్. 24.మార్చి. ట(ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వికలాంగుడు జె.నర్సింలు మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. నారాయణఖేడ్ నుంచి కల్హేర్ పాఠశాలకు ఆయన మూడు చక్రాల ద్విచక్ర వాహనంపై వస్తుండగా, కృష్ణాపూర్ గ్రామ సమీపంలో రైతుల తమ పంటలకు నీరు సరఫరా కొరకు రోడ్డుకు తవ్వి పైపులైను వేసిన మట్టి నీ సరిగా పోవడం వలన పలు ప్రమాదాలు జరుగుతున్నాయి రైతులకు రోడ్లు విధానంపై రోడ్డు భద్రత అధికారులు అవగాహన కలిగించాలని ఇటువంటి అనర్థాలు జరగకుండా ఉండాలంటే రైతులు కూడా సహాయ సహకారాలు అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు. కృష్ణాపూర్ వద్ద హనుమంతు లేకుండా రోడ్డును తవ్విన రైతులు తప్పిదం వలన ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. రోడ్డు గుంతల ఏర్పడం వల్లనే వా వాహనం అదుపుతప్పి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన కాలు విరగడం జరిగింది. గాయపడిన ఉపాధ్యాయునికి అద్భుతం చికిత్స చేయడానికి సంగారెడ్డి ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం. ఇలాంటి దుర్ఘటనలు సంఘటనలు జరగకూడదంటే రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండి అధికారులకు సహకరించగలరని కోరుచున్నారు.

## అందోల్ మున్సిపాలిటీ

## ఆదాయ వ్యయాల పై పాలకవర్గ కసరత్తు

**-అభివృద్ధే ఎజెండాగా సమావేశం**

**-2006-07 ఆర్థిక సంవత్సరానికి ఆదాయ వ్యయాల పై అంచనా**

**-ఆమోదించిన పాలక వర్గం**

**అందోల్, మార్చి24, (ప్రజా జ్యోతి):**
అందోల్ మున్సిపాలిటీలో ఆదాయ వ్యయాలపై పాలకవర్గ కసరత్తు కై మంగళవారం పాలకవర్గం సమావేశమైంది. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో 2025 26 సంవత్సరానికి సవరించిన ఆదాయ వ్యయాలపై చర్చించారు. అనంతరం 2026 27 సంవత్సరానికి గాను అంచనా ఆదాయాలను అంచనా వ్యయాలను లెక్క గట్టి పాలకవర్గ అనుమతులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అందోల్ జోగిపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని పట్టణ ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. మంత్రి సహకారంతో పట్టణానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో మున్సిపల్ పరిధిలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యా నిలయాలకు భవనాల సముదాయాలు నిర్మించారు. త్వరలో ప్రభుత్వ కార్యాలయాల సమీకృత భవన నిర్మాణాలు మొదలవుతాయి అన్నారు. పట్టణంలో అవసరమైన చోట్ల రోడ్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్లు, పరాపాలనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) మార్చి 24 :**
జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థ వంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికరులు ఉపగణాంక అధికారులతో అదనపు జనగణన అధికారి లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే ప్రణాళికలలో భాగంగా సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడు తుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని, ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు

జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుం దని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్ / అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదల జీవితాల్లో చిరునవ్వు

**–కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు-నిరుపేదల కుటుంబాల పాలిట వరం**

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ (ప్రజాజ్యోతి) మార్చి 24 :**
పాపన్నపేట మండల మండలంలోని పొడిచన్ పల్లి గ్రామంలో 48 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల మంజూరి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంజీరా గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ.. గ్రామాల్లో పూరి గుడిసెలు ఉండకుండా చూడడమే లక్ష్యమన్నారు. పేదలకు, అర్హులందరికీ గౌరవప్రదంగా బ్రతకడానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల జీవితాల్లో చిరునవ్వులు చూడాలన్నారు. విడుదలవారీగా ఎన్ని ఇండ్లు మంజూరు చేయడానికి అయినా సిద్ధమన్నారు. బిల్లులు సకాలంలో అందుతున్నాయి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఒక 118 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. ఏప్రిల్ మాసంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేస్తామని తెలిపారు. కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిరుపేదల పాలిట వరమని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఆర్థిక స్తోమత లేకుండా దారిద్యరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాల ఆడపిల్లలకు పెండ్లి సహాయ నిమిత్తం ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,హౌసింగ్ అధికారులు, స్థానిక సర్పంచ్, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.



## ఎలక్ట్రిక్ బైక్‌లో షార్ట్ సర్క్యూట్ - బైక్ పూర్తిగా దగ్ధం



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 24:**
తూప్రాన్ పట్టణంలో ఎలక్ట్రిక్ బైక్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమవడం కలకలం రేపింది. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి నర్సాపూర్ చౌరస్తా వద్ద చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, స్థానికుడు చంద్రశేఖర్ రెడ్డి తన ఎలక్ట్రిక్ బైక్‌ను ఇంటి వద్ద ఛార్జింగ్‌కు పెట్టగా, అర్ధరాత్రి సమయంలో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా ఎగసిపడటంతో అక్కడున్న వారు వెంటనే నీటితో ఆర్పే ప్రయత్నం చేసినా, అప్పటికే బైక్ పూర్తిగా కాలిపోయింది. జరగాల్సిన నష్టం జరిగిపోయిందని బాధితుడు చంద్రశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.